ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.29.05.2025 సమయం.18.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ప్రాధాన్యతా సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.
2. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు గద్దర్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. 'పుష్ప-2' చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడి అవార్డును, 'చిన్న కథ కాదు' చిత్రానికి -నివేదా థామస్ - ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్నారు.
3. సైబర్ నేరాల విషయంలో వేగంగా, సమర్థవంతమైన పరిష్కారం కోసం హైదరాబాద్ నగరంలో 7 జోనల్ సైబర్ సెల్స్ లను నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్ ప్రారంభించారు.
4. రెండు రోజుల క్రితం తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు ఇప్పుడు రాష్ట్రం మొత్తానికి విస్తారించాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

.....................................................

**PHONE TAPPING:**

ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులలో ఒకరైన - స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (SIB) మాజీ చీఫ్ ప్రభాకర్ రావును అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ బి వి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం – ప్రభాకర్ రావును దర్యాప్తు అధికారి ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. గతంలో ఈ కేసు విచారణ సందర్భంగా, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్

న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా – ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. కాగా ఆగస్టు 5న ఈ కేసును విచారిస్తారు.

డెస్క్

**ADVISORY**:

వర్షాకాల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ ఈరోజు ప్రజలకు సాధారణ ఆరోగ్య సలహాలు జారీ చేసింది. ఈ వర్షాకాలంలో సాంక్రమిత, త్రాగు నీటి ద్వారా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని - రాష్ట్ర ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. రవీందర్ నాయక్ కోరారు. ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా రాకుండా, దోమల పెరుగుదలను నివారించడానికి- సెప్టిక్ ట్యాంకులను మెష్‌తో కప్పాలని కోరారు. ఇంటి చుట్టూ నిలిచిన నీటిని తొలగించడానికి ప్రతి "శుక్రవారం- డ్రై డే" పాటించాలని ఆయన ప్రజలను కోరారు.

PN

**GADDAR AWARDS:**

రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు గద్దర్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. 'పుష్ప-2' చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడి అవార్డును, 'చిన్న కథ కాదు' చిత్రానికి -నివేదా థామస్ - ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్నారు. జూన్ 2014 నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలను - ఉత్తమ సినిమా విభాగంలో పరిగణనలోకి తీసుకున్నారు. కాగా, 2024 సంవత్సరానికి అన్ని విభాగాలకు అవార్డులు ప్రకటించారు. జూన్ 14న ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ప్రభాస్ నటించిన "కల్కి" ఉత్తమ చిత్రం అవార్డును, 'పొట్టెల్', రెండవ ఉత్తమ చిత్రం 'లక్కీ భాస్కర్' మూడవ ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకున్నాయి. 'కల్కి' చిత్రానికి - నాగ్ అశ్విన్ - ఉత్తమ చిత్ర దర్శకుడి అవార్డును గెలుచుకున్నారు. చరిత్ర, వారసత్వం, పర్యావరణ విభాగంలో 'రజాకార్' ఉత్తమ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డులను గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ చైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ - ప్రకటించారు.

మిడ్ డే

**Zcc:**

సైబర్ నేరాల కట్టడించేందుకు - వేగంగా, సమర్థవంతమైన పరిష్కారం కోసం హైదరాబాద్ నగరంలోని 7 జోన్లలో జోనల్ సైబర్ క్రైమ్ కేంద్రాలను నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్ ప్రారంభించారు. 2015 నుండి 2024 వరకు గత 9 సంవత్సరాలలో సైబర్ నేరాలు 786 శాతం మేర పెరిగాయని ఆయన వెల్లడించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి పోలీసు యంత్రాగానికి తగిన శిక్షణ, అవగాహన, సామర్థ్యాలను కల్పించటంలో జోనల్ సైబర్ సెల్స్ స్థాపన కీలకమైన ముందడుగు గా పోలీసు కమీషనర్ పేర్కొన్నారు.

PN

**WEATHER:**

రెండు రోజుల క్రితం తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు ఇప్పుడు రాష్ట్రం మొత్తానికి విస్తారించాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. కాగా, గత 24 గంటల్లో - నారాయణపేట జిల్లాలో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి.

PN

**ANGANWADI:**

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు మెరుగైన పదవీ విరమణ ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం అందించింది. కొత్త నిబంధనల ప్రకారం - పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ టీచర్లు 2 లక్షల రూపాయలు, సహాయకులు 1 లక్ష రూపాయలు పదవీ విరమణ ప్రయోజనాలను పొందుతారు. ఇప్పటివరకు ఉపాధ్యాయులకు లక్ష రూపాయలు, సహాయకులకు 50 వేల రూపాయలు లభించేవి. ప్రస్తుతం, తెలంగాణలో 37 వేల 580 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రంలో ఒక టీచర్, ఒక హెల్పర్ తో సహ సుమారు 70 వేల మంది సిబ్బంది ఉన్నారు.

PN

**KAVITHA :**

భారత రాష్ట్ర సమితి (BRS) MLC కె. కవిత ఢిల్లీ మద్యం కేసులో జైలులో ఉన్నప్పుడు కూడా - బి ఆర్ ఎస్ పార్టీని - భారతీయ జనతా పార్టీలో విలీనం చేయడానికి పలు ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. BRS వ్యవస్థాపక అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ రావు తప్ప మరెవరి నాయకత్వాన్ని తాను అంగీకరించనని కూడా ఆమె అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని విలేకరులతో మాట్లాడుతూ..... BRSలో చంద్రశేఖర్ రావు మాత్రమే నాయకుడు అని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న ఓడ కాబట్టి, దానితో చర్చలు జరపాల్సిన అవసరం తనకు లేదని ఆమె అన్నారు.

Shankar

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజే శ్వర స్వామివారి ఆలయాన్ని జూన్ 15వ తేదీ నుంచి మూసి వేస్తున్నట్టు వస్తున్న- వదంతులను ప్రజలు నమ్మవద్దని - ఆలయ ఈవో - వినోద్ రెడ్డి తెలిపారు.

బైట్.........

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**భట్టి:**

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ప్రాధాన్యతా సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈరోజు ఖమ్మం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ధాన్యం సేకరణ వంటి వివిధ అంశాల పురోగతిపై ఉప ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ భట్టి విక్రమార్క, నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను కోరారు. విత్తనాల కొరత ఉంటే పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుండి మద్దతు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కూడా ఆయన అధికారులను కోరారు. **పిటిసి**

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు...**

మహబూబాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ' రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమం ద్వారా అనేక అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి చెప్పారు. ఆమె ఆకాశవాణి తో మాట్లాడుతూ... తక్కువ రసాయనాలు వాడుతూ, సాగు ఖర్చును తగ్గిస్తూ, అధిక దిగుబడి పొందే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

**బైట్ మాలతి .........**

పి.టి.సి., మహబూబాబాద్ జిల్లా,

**ముగ్గురు మంత్రుల సమీక్ష సమావేశం**

దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. కరీంనగర్ లో ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి..........బైట్

పిటిసి

MAHABUBNAGAR: దేశంలో ఉపాధి హామీ కూలీల పరిస్థితి దయనీయంగా ఉందని ఉపాధి కూలీలకు రోజు ఇచ్చే వేతనాన్ని 600 రూపాయలకు పెంచడంతోపాటు రెండువందల పని దినాలు కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ డిమాండ్ చేశారు... మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం

నిర్వహించారు... ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.... ఉపాధి హామీ కూలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు...

ptc MBBN



**PHONETAPPING:** The Supreme Court today granted interim protection from coercive action to former chief of Special Intelligence Bureau (SIB) Prabhakar Rao, one of the accused in the phone-tapping case. A bench comprising Justices B V Nagarathna and Satish Chandra Sharma directed Rao to appear before the investigation officer, and said his passport is made available to him. Prabhakar Rao, the key accused in the phone-tapping case, is suspected to be in the United States of America. The top court also directed Prabhakar Rao to give an undertaking that he would return to India within three days after the receipt of his passport. During the hearing, Solicitor General Tushar Mehta and senior advocate Sidharth Luthra vehemently opposed the plea filed by Rao seeking anticipatory bail. The matter is posted for hearing on August 5. DESK 11

**ADVISORY:** State Health department today issued a general health advisory to people of the State to safeguard during rains. During rainy season seasonal illnesses especially vector and water-borne diseases are likely occur. In the advisory, State Public Health and Family Welfare Director Dr. B. Ravinder Nayak asked people to maintain domestic drains to prevent water stagnation and septic tanks should be covered with a mesh to prevent mosquito breeding to avoid Malaria, Dengue and Chickinguniya. He asked residents to observe “Friday- Dry Day” every week to get rid of stagnant water around the house and they must take necessary steps to prevent water borne infections- Acute Gastroenteritis, Jaundice and Typhoid. PN 10

**GADDAR AWARDS:** State government today announced Gaddar film awards with Allu Arjun bagging the best actor award for the blockbuster movie ‘Pushpa-2’, while Nivetha Thomas got the best film actress award for ‘Chinna Katha Kadu’.

The movies that were released from June 2014 to December 31, 2023 were taken into consideration for the best movie category. However, the awards were given to all categories for the year 2024. The awards would be presented on June 14. ‘Kalki’ starring Prabhas got best film award, while ‘Pottel’ and ‘Lucky Bhaskar’ movies got second and third best films awards respectively. Nag Ashwin Singi Reddy bagged best film director award for ‘Kalki’ movie. ‘Razakar’ won best feature film award in the history, heritage and environment category. These awards were announced by Gaddar Film Awards Jury Chairperson and Veteran actress Jayasudha. MIDDAY 12



**RBI-ECONOMY REPORT:** The Reserve Bank of India (RBI), in its annual report released today, projected India to retain its status as the fastest-growing major economy during current financial year. Growth will be driven by rising household consumption, strong bank and corporate balance sheets and continued public capital expenditure. Inflation is expected to ease, aided by a good monsoon, lower commodity prices and improved supply chains. Manufacturing and construction are set to expand, boosting jobs and demand. NSD 7

**WEATHER:** The Southwest Monsoon which set in over Telangana two days ago has now covered entire State, the Meteorological Centre said today. In its daily weather report, the MET office stated that the monsoon activity over Telangana has been normal. Heavy rainfall is likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Vikarabad, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, and Jogulamba Gadwal districts during the next 24 hours. During the last 24 hours, heavy rainfall was

recorded at isolated places in Narayanpet district. Rain was also reported at a few locations across the state, the report added. PN 9

**ZCC:** In a landmark initiative to strengthen the city's response to cybercrime, the Hyderabad police today launched Zonal Cyber Cells (ZCCs) across all seven zones of the Hyderabad city. The initiative aims to provide swift, localized, and effective solutions to the escalating threat of cybercrime. The launch of the ZCCs comes at a time when cybercrime is at an all-time high. Speaking on the occasion, Hyderabad Police Commissioner CV Anand said the cybercrimes registered a sharp rise and added cybercrimes surged by 786 per cent in the last nine years from 2015 to 2024 Anand further stated that establishment of ZCCs marks a crucial step in enhancing Hyderabad's cybercrime response mechanism. PN 9

**IPL:** Punjab Kings will host Royal Challengers Bengaluru in Qualifier 1 of IPL 2025 at the new PCA Stadium in Mullanpur in Chandigarh at 7:30pm today. Both Punjab Kings and Royal Challengers Bengaluru won their last league-stage match and finished as the top two teams on the points table. As a result, they will have two chances to qualify for the final and continue their hunt for a first-ever IPL title.
NSD 5



**VP- PROBATIONERS :** Vice President Jagdeep Dhankhar today said that India is uniquely positioned in the world when it comes to languages, and the literature of its languages is a goldmine of knowledge. Interacting with Indian Statistical Service (ISS) probationers in New Delhi, Dhankhar said India's inclusivity is reflected in its languages, country's spinal strength. He underlined National Education Policy stands out for giving primacy to mother tongue and added that education is now being imparted in vernacular languages, even in medicine and engineering. (**BYTE**-) Vice President emphasized that in vast canvas of India's

progress, civil servants function as silent yet formidable architects contributing to socio-economic development of our dynamic nation. NSD 10

**ANGANWADI:** In a significant move, the State government has approved enhanced retirement benefits for Anganwadi teachers and helpers across the State. As per the new provisions, Anganwadi teachers who retire will receive 2 lakh rupees, while helpers will receive 1 lakh rupees as retirement benefits. This is a substantial increase from the existing benefits of 1 lakh rupees for teachers and 50,000 rupees for helpers. Currently, Telangana has over 37,580 Anganwadi centres, with approximately 70,000 staff members—one teacher and one helper at each centre. A formal order is expected to be issued soon, an official statement said today. PN 8

**KAVITHA:** Bharat Rashtra Samithi (BRS) MLC K. Kavitha alleged that there were repeated attempts to merge the party with Bharatiya Janata Party (BJP) even when she was in jail in a foisted case pertaining to the Delhi liquor policy. She also said that she would not accept anyone's leadership other than BRS founder-president K. Chandrasekhar Rao. In an informal chat with newspersons at her residence in Hyderabad today, she made it clear that Chandrasekhar Rao was the only leader in BRS. She said she had no need, whatsoever, to hold parleys with the Congress party since it was a sinking ship. SHANKAR 8



**BHATTI:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka directed officials to implement priority welfare schemes for the welfare of people in the State. Deputy Chief Minister held a review meeting with officials on progress of various subjects like Indiramma illu , Bhu Bharathi, Paddy procurement among others. In Khammam district today. Speaking on the occasion, Bhatti Vikramarka asked the

police officials to act sternly on those selling fake seeds. He said in case of scarcity of seeds he asked the officials to take support from the neighbouring State Andhra Pradesh. He also asked officials to organised State Formation Day on June 2nd in a grand manner. PTC/KMM 9

**HEADLINES**

1. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka asked officials to implement priority welfare schemes for the welfare of people in the State.
2. State government announces Gaddar film awards with Allu Arjun bagging best actor award for blockbuster movie 'Pushpa-2', while Nivetha Thomas bags best film actress award
3. Supreme Court grants interim protection from coercive action to former chief of Special Intelligence Bureau (SIB) Prabhakar Rao, one of the accused in the phone-tapping case.
4. Hyderabad police launches Zonal Cyber Cells (ZCCs) across all seven zones of the Hyderabad city to strengthen response to cybercrime.
5. The Southwest Monsoon covers entire State. Monsoon activity over Telangana has been normal.

**ORDER**

BHATTI – GADDA AWARDS – PHONE TAPPING – VP PROBATIONERS – ANGANWADI -

**BREAK**

KAVITHA – ZCC – RBI – WEATHER – ADVISORY – IPL – OTHER ITEMS IF ANY....